

జ్యోతిసురేఖను అభినందిస్తున్న ఎల్ఎస్ఎస్‌రెడ్డి, ఆచార్యులు

# జ్యోతిసురేఖకు ప్రశంసలు

**తాడేపల్లి, న్యూస్‌టుడే:** విలువిద్య క్రీడాకారిణి అర్జున్ అవార్డు గ్రహీత జ్యోతిసురేఖను కేఎల్‌యూ ఆచార్యులు సోమవారం అభినందించారు. మెక్సికోలో జరిగిన ప్రపంచ విలువిద్య ఛాంపియన్‌షిప్ కాంపౌండ్ విభాగంలో జ్యోతిసురేఖ రజత పతకం సాధించిన నేపథ్యంలో కేఎల్‌యూ ఉపకులపతి డాక్టర్ ఎల్ఎస్ఎస్‌రెడ్డి ప్రశంసలు కురిపించారు. ఈనెలలో బంగ్లాదేశ్ ఢాకాలో జరిగే ఆసియా ఛాంపియన్‌షిప్ విలువిద్య పోటీలు జరిగే అంశాన్ని కూడా క్రీడాకారిణి జ్యోతిసురేఖ కేఎల్‌యూ ఉపకులపతికి వివరించారు. కేఎల్‌యూ విద్యార్థి విభాగం అధిపతి హబీబుల్లాఖాన్, క్రీడా విభాగం అధిపతి హరికిషోర్ తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

# రక్షణ చర్యలు చేపట్టకపోతే విద్యుత్తు సంక్షోభమే

**తాడేపల్లి, న్యూస్‌టుడే:** విద్యుత్తు సరఫరాలో రక్షణ చర్యలు చేపట్టకపోతే అధిక వోల్టేజీ ఏర్పడి సంక్షోభం ఏర్పడుతుందని క్యాలిఫోర్నియాలోని పసిఫిక్ గ్యాస్, ఎలక్ట్రికల్ సాంకేతిక విభాగం అధిపతి వహిద్‌మదానీ తెలిపారు. కేఎల్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యుత్తు సంక్షోభాలను అరికట్టే అంశంపై సోమవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్తుకు ప్రత్యామ్నాయంగా



సదస్సు ప్రారంభిస్తున్న డాక్టర్ వహద్‌మదానీ

ఇంధన వనరుల వినియోగం పెరుగుతోందని చెప్పారు. సరఫరాలో లోటుపాట్లు సంక్షోభాలను ఎదుర్కొనేందుకు పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ వహద్‌మదానీ తెలిపారు. కేఎల్‌యూ కులపతి డాక్టర్ రామ్మూర్తి ఎలక్ట్రికల్ విభాగాధిపతి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.